క్లుప్తంగా

ఘనంగా గోపుర, కలశ ప్రతిష్ట



అలంకరణలో కందారమ్మ

ఉరవకొండ: స్థానిక ఎస్సీ కాలనీలోని కందారమ్మ ఆలయ నూతన గోపురం, కలశ ప్రతిష్టాపనోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ పెద్దలు, విశ్రాంత సీడీపీఓ రామాంజనమ్మ ఆధ్వర్యంలో నూతన గోపుర సంప్రోక్షణ, కలశ స్థాపన చేపట్టారు. ఆలయ ఆవరణలో వేదపండితుల ఆధ్వర్యంలో హోమాలు నిర్వహించారు. పూజల్లో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సతీమణి ఉమాదేవి, మాజీ ఎంపీపీ రమణారెడ్డి, బేబీ, సురేఖ, హరినాథ్, పీఆర్ డీఈఈ వెంకటేష్, సుజాత, చిన్న, సాయి, వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు



జూదరులను చూపుతున్న ఎస్ఐ సత్యనారాయణ

కూడేరు: పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. కూడేరుకు సమీపాన పేకాటడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. నలుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.8570 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలో ఎక్కడైన పేకాట ఆడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే చర్యలు

మద్యం సేవించి డ్రైవింగ్ చేసినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు. ఆదివారం ఆయన సిబ్బందితో కలిసి మండలంలోని జల్లిపల్లి గ్రామం నుంచి పీఏబీఆర్ డ్యాంకు వెళ్లే రోడ్డుపై డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని జరిమానా విధించారు.

నేడు గెనిగెరలో 'ఆరోగ్య సురక్ష'

కణేకల్లు: మండలంలోని గెనిగెర గ్రామంలో సోమవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు యర్రగుంట పీహెచ్‌సీ డాక్టర్ విజయకుమార్ నాయక్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకూ క్యాంపు ఉంటుందని, గ్రామస్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రేపు 75 వీరాపురంలో..

గుమ్మఘట్ట: మండలంలోని 75 వీరాపురం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య ఆదివారం తెలిపారు. వివిధ రకాల జబ్బులతో సతమతమవుతున్న వారు గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దశ భుజ గణపతికి పూజలు



రాయదుర్గంటౌన్: పట్టణంలోని దశభుజ గణపతి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



చేతులు శుభ్రం చేసుకుంటున్న మహిళలు

రాయదుర్గం రూరల్/బొమ్మనహాళ్: పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని వీవీ లీడర్లు సూచించారు. మండలంలోని కొంతానపల్లి, నాగిరెడ్డిపల్లి, పల్లేపల్లి తదితర గ్రామాల్లో వీఓల ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ హ్యాండ్ వాష్ డే పై ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తరచూ చేతులను శుభ్రంగా కడగడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అసలే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమం పొదుపు సంఘాల మహిళలు , సీసీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అలాగే బొమ్మనహాళ్ మండలంలోని ఉంతకల్లు, కురువల్లి, దర్గాహొన్నూరు తదితర గ్రామాల్లో మహిళలతో చేతులు శుభ్రం చేయించారు. అనంతరం మహిళలు ప్రతిజ్ఞ చేశారు. ఏపీఎం సురేఖ, వీఓలు పాల్గొన్నారు.

ఆలయాలకు దసరా శోభ



రాయదుర్గం టౌన్: రాజరాజేశ్వరిదేవి అలంకరణలో కోటలోని వాసవీమాత




రాయదుర్గం మండలంలోని బొమ్మక్కపల్లిలో బాల త్రిపుర సుందరిగా రాజరాజేశ్వరీ దేవి



ఉరవకొండ: స్వర్ణకవచ అలంకరణలో ఉరగాద్రి చౌడేశ్వరీ అమ్మవారు



ఉరవకొండ: బాలత్రిపురసుందరిగా జగదీశ్వరీ అమ్మవారు



వజ్రకరూరు: స్వర్ణకవచ అలంకృత దుర్గాదేవిగా లలితా త్రిపురసుందరీదేవి



వజ్రకరూరు: బాలత్రిపురసుందరి దేవిగా అమ్మవారు

- ప్రారంభమైన నవరాత్రి వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

సాక్షి నెట్ వర్క్: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గంలోని అమ్మవారి ఆలయాల్లో దేవీ శరన్నవరాత్రి వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు రాయదుర్గం పట్టణంలోని నగరేశ్వర కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాతను రాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. అలాగే శాంతినగర్‌లోని పెద్ద బన్నీ మహంకాళిమాతకు విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు, నానా విధ ద్రవ్యాభిషేకం, కుంకుమార్చన, అభిషేకాలు చేశారు. నేసేపేటలోని శ్రీచౌడేశ్వరీదేవి శ్రీబాలాత్రిపురసుందరి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఓబుళాచారీ రోడ్డులో వెలసిన బన్నీ మహంకాళి ఆలయానికి తెల్లవారుజామున 3 గంటల నుంచి భక్తులు పోటెత్తారు. అలాగే అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఏటాలాగే దసరా ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని నేసేపేట వరలక్ష్మీ వీధిలో దుర్గాదేవి విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్ఠించారు. నవరాత్రి ఉత్సవాల అనంతరం విగ్రహాన్ని నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే రాయదుర్గం మండలంలోని బొమ్మక్కపల్లిలో రాజరాజేశ్వరీదేవిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించారు.

- ఉరవకొండలోని ఉరగాద్రి చౌడేశ్వరీ అమ్మవారి ఆలయంలో అమ్మవారు స్వర్ణకవచ చౌడేశ్వరీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త కొత్త శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే గుంతకల్లు రోడ్డులోని జగదీశ్వరీ ఆలయంలో అమ్మవారు బాలత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఆలయ ధర్మకర్త గాజుల శ్యామల అధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అలాగే వజ్రకరూరు మండల కేంద్రంలోని లలితాత్రిపుర సుందరీదేవి ఆలయంలో అమ్మవారు స్వర్ణకవచ అలంకృతదుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మారెమ్మ దేవాలయంలో అమ్మవారు బాలత్రిపురసుందరిదేవిగా దర్శనమిచ్చారు.



కణేకల్లు: ఆదిలక్ష్మి అవతారంలో వాసవీమాత



కణేకల్లు: దుర్గా భక్తవత్సల అలంకరణలో అమ్మవారు



విడపనకల్లు: అలంకరణలో గౌరీదేవి

- బెళుగుప్ప మండలంలో బూదిగుమ్మ పద్మావతి వెంకటరమణస్వామి దేవాలయంలో అమ్మవారు మహాలక్ష్మి అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈనెల 23న రథోత్సవం నిర్వహిస్తామని ప్రధాన అర్చకుడు వాసుదేవస్వామి తెలిపారు.
- కణేకల్లు పట్టణంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారు ఆదిలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా... దుర్గాదేవీ ఆలయంలో అమ్మవారు దుర్గాభక్తవత్సలమాతగా దర్శనమిచ్చారు.
- విడపనకల్లు మండల కేంద్రంలోని బసవేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఉరవకొండ గవిమఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర మహాస్వామి, ఆలయ కమిటీ సభ్యులు దేశాయ్ చంద్రనాథ్, నాగభూషణం, మహేంతేష్ స్వామి, గౌరప్ప, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గం టౌన్: దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కోసం ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు



బూదిగుమ్మ క్షేత్రంలో మహాలక్ష్మి అలంకరణలో పద్మావతి అమ్మవారు

వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి ఉషశ్రీ చరణ్

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం కంబదూరు మండలంలోని మందల కుర్లపల్లి ఎస్సీ కాలనీకి చెందిన 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి కండువాలు కప్పి మంత్రి ఉషశ్రీ చరణ్ వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ భవిష్యత్‌లో టీడీపీకి పుట్టగతులు ఉండవన్నారు. ఇప్పటికే ఎన్నో కుటుంబాలు టీడీపీని వీడి జగనన్న వెంట నడవటానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జిల్లా బీసీ కమిటీ మెంబర్ గోవింద్, మున్సిపాలిటీ వైస్ చెర్మన్ జయం ఫణి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



వన్నూరక్క చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి

శెట్టూరు: మండల కేంద్రానికి చెందిన ఏఎన్ఎం వన్నూరక్క గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం వన్నూరక్క కుటుంబాన్ని మంత్రి ఉషశ్రీచరణ్ పరామర్శించారు. వన్నూరక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఎన్ఎం భర్త, పార్టీ మండల మాజీ కన్వీనర్ సోమనాథ రెడ్డి, ఆయన మొదటి భార్య ఎంపీపీ లక్ష్మీదేవి, వన్నూరక్క కుమారుడు రాహుల్ సాయికి మంత్రి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ తిమ్మరాజమ్మ, జెడ్పీటీసీలు మంజునాథ, గుద్దెళ్ల నాగరాజు, బ్రహ్మయ్య, మండల కన్వీనర్ శివన్న యాదవ్, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



డీహిరేహాళ్ మండలం హిర్దేహాళ్ వద్ద వ్యవసాయ క్షేత్రంలో మాట్లాడుతున్న విప్ కాపు



హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు



బొమ్మనహాళ్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం/బొమ్మనహాళ్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. డి హీరేహాళ్ మండలం హిర్దేహాళ్ వ్యవసాయ క్షేత్రం వద్ద ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లకు 'మండలస్థాయి శిక్షణ' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ఎం పవిత్ర అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ కాపు మాట్లాడారు.. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దుష్టశక్తులను ఎదుర్కొనేందుకు ఆంధ్రప్రదేశ్‌కు జగనే మళ్లీ ఎందుకు సీఎం కావాలనేది గడప గడపకూ విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రజలకు ఏం అవసరమో గుర్తించి ఈ నాలుగున్నరేళ్లలో డీబీటీ ద్వారా నేరుగా 1.45 లక్షల కోట్లను పేదల ఖాతలకు చేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమే నని కొనియాడారు. అవినీతి కేసులో చంద్రబాబు అరెస్టు అయితే ఏదో విప్లవకారుడు జైలుకెళ్లినట్టు టీడీపీ నేతలు ఫీలవుతున్నారని దుయ్యబట్టారు. ప్రతి గ్రామ సచివాలయాన్నీ మండల నాయకత్వం సందర్శించి అక్కడే రాత్రికి బసచేయాలని విప్ దిశానిర్దేశం చేశారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. అక్కడే జెండా కట్టను ఆవిష్కరించి జెండా ఎగురవేయాలన్నారు.

కుట్ర రాజకీయాలకు కేరాఫ్ కాలవ..

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు కుట్ర రాజకీయాలకు కేరాఫ్‌గా నిలిచాడన్నారు. ఓటమిని ముందే అంగీకరించి కులాల మధ్య కుంపట్లు రాజేసేలా వ్యవహరిస్తున్నాడని ధ్వజమెత్తారు. కరోనా సమయాన సొంత ఖర్చులతో తనతో పాటు కుటుంబం మొత్తం ప్రజలకు అండగా నిలబడి సేవలందిస్తే, కాలవ, అతడి కుటుంబం అనంతపురంలో తలదాచుకున్నారని విమర్శించారు. అతడి సతీమణి వేకవజామున గుట్టుగా ప్రజలను కలుస్తు ప్రభుత్వంపై విషయం చిమ్ముతోందన్నారు. ఇలాంటి మోసగాళ్లు, మాయగాళ్ల మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. 2024 లో కాలవను ఘోరంగా ఓడించి అనంతపురానికి పంపేలా ప్రతి కార్యకర్తం కంకణం కట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ లింగన్న తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

- బొమ్మనహాళ్ మండలంలోని సింగానహళ్లి సమీపంలో ఉన్న సంగమేశ్వర దేవాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో ఆదివారం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సమావేశం నిర్వహించారు. విప్ మాట్లాడుతూ ఎన్నికలకు మరో ఐదు నెలలు మాత్రమే గడువు ఉందని, ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలన్నారు. గృహ సారథులు తమ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వారికి చేకూరిన లబ్ధిని వివరించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని కోరాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న బడుగు, బలహీన వర్గాలు, పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కాలవ శ్రీనివాసులు నోటికొచ్చినట్లు అబద్ధాలు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్నారన్నారని మండిపడ్డారు. ఎవరి ప్రభుత్వంలో ప్రజలకు ఎక్కు లబ్ధి చేకూరిందో తేల్చుకుందాం రా అని కాలవకు సవాల్ విసిరారు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, యోగేశ్వరరెడ్డి, కందేపల్లి రమేష్, పరమేశ్వర, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, రామాంజి, ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, జి.ఎ నాయుడు, కొత్తూరు తిమ్మప్ప, కృష్ణ, దేవన్న, ఆనంద్, వెంకటేశులు, హనుమేష్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

నీటి పంపింగ్ ప్రక్రియ పరిశీలన

విడపనకల్లు: విడపనకల్లులో సత్యసాయి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆదివారం పరిశీలించారు. కెనాల్‌కు నీళ్లు బంద్ అయ్యేలోపు పూర్తి స్థాయిలో ట్యాంకును నింపాలని సిబ్బందిని ఆదేశించారు. రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చేయాలంటే పంపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. నీటి సరఫరా చేసే ప్రక్రియలో ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎంత వీలైతే అంత త్వరగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నింపాలని ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. గతంలో కంటే ఒక మీటర్ ఎక్కువగానే నీరు నిల్వ ఉంచేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అదనంగా విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈకి ఎమ్మెల్సీ ఫోన్‌లో ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రమణ యాదవ్, విడపనకల్లు మాజీ ఎంపీపీ రమణారెడ్డి, కేసన్న గోపి, రాంబాబు, నాగేంద్ర, గోవప్ప, సర్పంచ్ బోయ రామాంజనేయులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



సత్యసాయి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులోకి నీటి పంపింగ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ

నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

విడపనకల్లు మండలంలోని డొనేకల్ గ్రామంలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన నూతన నీటి శుద్ధి కేంద్రాన్ని సర్పంచ్ పేట్లో ఎర్రెమ్మ అధ్యక్షతన ఆదివారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆర్గనైజర్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ తిప్పయ్య, రమణారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రమణ యాదవ్, నాయకులు రాంబాబు, సురేష్, రేణుమాకులపల్లి సర్పంచ్ బోయ రామాంజనేయులు, కేసన్న, గోపి, పంపాపతి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

వజ్రకరూరు: మండలంలోని పందికుంట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు, ఉపాధి పథకం నిధులు రూ.15 లక్షలతో సర్పంచు పి.ఉమామహేశ్వరి, ఎఫ్‌పీఓ చైర్మన్ పి.అమర్‌నాథ్ తదితరులు ఆదివారం సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని వడ్డె వీధి, బీసీ కాలని, ఎస్సీకాలనీ, మారెమ్మకట్ట తదితర కాలనీల్లో రోడ్డు పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభం కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

చోరీలకు తావులేకుండా చర్యలు

బొమ్మనహాళ్: మండలంలో దొంగతనాలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయదశమి సెలవులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఆ సమాచారాన్ని పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. తద్వారా వారి ఇళ్ల వద్ద భద్రతాచర్యలు తీసుకుంటామన్నారు. విలువైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదును బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు. రాత్రి సమయంలో కొత్తవ్యక్తులు సంచరిస్తున్నట్లయితే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

నేడు విస్తృతస్థాయి సమావేశం

ఉరవకొండ: స్థానిక గవిమఠం వెనుక వైపు ఉన్న వీరశైవ కల్యాణ మండపంలో సోమవారం వైఎస్సార్‌సీపీ పట్టణ, రూరల్ విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, రూరల్ కన్వీనర్ సుంకన్న, మండల సమ్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు పట్టణ నాయకులకు, మధ్యాహ్నం 2 గంటలకు రూరల్ నాయకులకు సమావేశం ఉంటుందన్నారు. సమావేశానికి పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ రంగయ్య, యువజన విభాగం జోనల్ చైర్మన్ ప్రణయ్‌రెడ్డి హాజరవుతారన్నారు. సమావేశాలకు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తప్పకుండా హాజరుకావాలన్నారు.

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

- మాజీ ఎమ్మెల్యే విశ్వ, ఎంపీ రంగయ్య

వజ్రకరూరు/విడపనకల్లు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మినీ కల్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. నాయకులు, కార్యకర్తలు సమష్టికృషితో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో సీఎం జగనన్న 99 శాతం అమలు చేశారని, సంక్షేమ పథకాల ద్వారా 87శాతం ప్రజలకు లబ్ధి చేకూర్చారన్నారు. జగన్ పాలనలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చంద్రబాబు పాలనలో మహిళలు నిర్లక్ష్యానికి గురయితే సీఎం జగన్ పాలనలో మహిళలకు పెద్ద పీటవేసి మహిళాసాధికారితకు కృషి చేశారన్నారు.

సానుభూతి కోసం టీడీపీ డ్రామాలు

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టును ఆ పార్టీ నాయకులు సానుభూతి కోసం వాడుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. చంద్రబాబు అరెస్ట్ అయినా అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నియోజకవర్గంలో ఒక్క ఆందోళన కార్యక్రమంలో కూడా పాల్గొనలేదని విమర్శించారు. ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందన్నారు.నవంబర్ 1 నుంచి ప్రారంభం కానున్న జగనే ఈ రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు హనుమంతరెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు లాయర్ ఉమాపతి, రైతు విభాగం కార్యదర్శి వెంకటరెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, బీసీ సెల్ కార్యదర్శి వశికెర రమేష్, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, సర్పంచులు మోనాలినా, సురేంద్ర, మల్లెల జగదీష్, శ్రీనివాస్ రెడ్డి, శివాజీనాయక్, భూమా కమలమ్మ, బాల్యం సుంకులమ్మ, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



విడపనకల్లు: మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య. చిత్రంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



వజ్రకరూరు: మాట్లాడుతున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



వజ్రకరూరు: హాజరైన నాయకులు, కార్యకర్తలు

- విడపనకల్లులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాడు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత 99 శాతం అమలు చేశారన్నారు. అనంతరం విడపనకల్లు మండల వైఎస్సార్సీపీ మండల కమిటీని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రకటించారు. మండల కన్వీనర్‌గా బసన్న, వైస్ ప్రెసిడెంట్‌గా రమేష్, మహేశ్వరి, కోశాధికారిగా మస్తాన్, సెక్రటరీగా నాగరాజు, మల్లికార్జున, రాజశేఖర్, బసన్న గౌడ్, జనరల్ సెక్రటరీగా డిశ్ వెంకటేష్, ప్రకాష్ గౌడ్, సంజప్పను ఎన్నిక చేశారు. ఎంపీపీ కరణం పుష్పవతి, వైస్ ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ హనుమంతు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, నాయకులు గోపాల కృష్ణ, భీంరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

ఎరువులు, మందుల వాడకంపై అవగాహన

కుందుర్పి: మండలంలోని నిజవల్లి గ్రామంలో ఆర్డీటీ సిబ్బంది వాటర్‌షెడ్ పథకంలో భాగంగా కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల నుంచి దాదాపు 60 మంది ఎరువుల దుకాణదారులతో రైతులకు పంటల దిగుబడులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. దేశీ కోఆర్డినేటర్ ఆదినారాయణ, సిబ్బంది లక్ష్మీరెడ్డి, సత్యనారాయణ, ఎస్టీఎల్ రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.